


వీనుల విందుగా శాస్త్రీయ సంగీత కచేరి

నగరంపాలెం: గుంటూరు లక్ష్మీపురం త్యాగరాజ స్వామి కళావేదికపై శనివారం సాయంత్రం త్యాగరాజ స్వామి జయంతి నిర్వహించారు. సంగీత కచేరి చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.90అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.

దుర్గమ్మ సేవలో ..



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): బెజవాడ దుర్గమ్మను దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు.

న్యూస్‌రీల్

నేడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం

హాజరుకానున్న పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ అనిల్, డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: పట్టణంలోని జమిందారు ఫంక్షన్‌హాలులో ఆదివారం ఉదయం నరసరావుపేట నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు జేఎన్‌టీయూ సెనేట్ మాజీ మెంబరు మిట్టపల్లి వెంకటకోటేశ్వరరావు, సీనియర్ నాయకులు కేపీ రంగారావు, పెనుగొండ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశానికి విశిష్ట అతిథులుగా వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులైన డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శిఖాకొల్లి శివరామసుబ్రహ్మణ్యం, ఏపీ ఎన్విరాన్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖరరావు, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ విచ్చేస్తారన్నారు. ఉదయం 9 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, గేమ్‌షోలు జరుగుతాయన్నారు. ఉదయం 10 నుంచి 11 గంటలలోపు వచ్చిన మహిళలకు గిఫ్ట్ కూపన్ ఇవ్వబడుతుందన్నారు. నియోజకవర్గ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. మాజేటి సాంబశివరావు, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పలు రైళ్లు రద్దు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేసినట్లు సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ శనివారం వెల్లడించారు. గుంటూరు–సికింద్రాబాద్ (12705), సికింద్రాబాద్–గుంటూరు (12706), గుంటూరు–సికింద్రాబాద్ (17201), సికింద్రాబాద్–గుంటూరు (17202) రైళ్లు ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు, ఈనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు గమనించి సహకరించాలని కోరారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్, ఆరోగ్య పరీక్షల శిబిరం

గుంటూరు మెడికల్: ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ శిబిరాన్ని గుంటూరు జీజీహెచ్ శుశృత హాలులో సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి శనివారం తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరంలో మొత్తం 240 మంది హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు ఓరల్ పోలియో, మెదడువాపు నివారణ, ఇన్‌ఫ్లూయంజ (ఫ్లూ) నివారణకు వ్యాక్సిన్లు వేసి, వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని హజ్‌యాత్రకు వెళ్లే యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రధాని పర్యటనకు భద్రత ఏర్పాట్లు పరిశీలన



గన్నవరం: ఈనెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయవాడ పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ముందస్తు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ అద్నాన్ నయిమ్ అజ్మీ నేతృత్వంలో అధికారుల బృందం విమానాశ్రయంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రధానమంత్రి పర్యటనలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధాని కాన్వాయ్ కొనసాగే జిల్లా పరిధిలోని రోడ్డు మార్గాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, చినఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిని సందర్శించారు.

కాపాడతానంటూ కాసులవేట

- స్వగ్రామంలో విలువైన భవంతి
- హైదరాబాద్‌లో ప్లాట్లు
- పొరుగు రాష్ట్రంలో భూములు
- రియల్ ఎస్టేట్‌లో భారీ పెట్టుబడులు
- మేమొస్తే మీ సంగతి తేల్చేస్తామంటూ హెచ్చరికలు
- వసూళ్లకు ప్రత్యేకంగా అనుయాయులు
- హత్యకేసుల్లోని సహనిందితులతో హల్‌చల్
- పల్నాడులో పేద ఇన్‌చార్జినంటూ ఆర్జన చేస్తున్న ఓ టీడీపీ అభ్యర్థి



సాక్షి, నరసరావుపేట: 'మీకు ఇప్పటివరకు సరైన నాయకుడు లేడు. మిమ్మల్ని రక్షించేవాడు లేడు. మీకేం జరిగినా ఏం చేయలేకపోతున్నారు. అందుకే నియోజకవర్గానికి మళ్లీ నేనొస్తున్నా. వాళ్ల సంగతి ఏంటో చూసేస్తా... అని పల్నాడుకు చెందిన ఓ నాయకుడు రెండేళ్ల కిందట బీరాలు పలికాడు. ఆయనపై హత్య కేసులు, ఫ్యాక్షన్ చరిత్ర తదితరాల నేపథ్యంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు నమ్మారు. తమకేదో బలం తోడవుతుందని, పార్టీ బలోపేతమవుతుందని భావించారు. ఇంతవరకూ బాగానే ఉందనుకున్న టీడీపీ వారికి క్రమంగా ఆ నేత అసలు రంగు తెలిస్తోంది. ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వ్యవహారాలను అధిష్టానంతో పాటు లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్లారని అత్యంత విశ్వసనీయ సమాచారం.

టీడీపీకి దిక్కు లేక...

పల్నాడులోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీకి అత్యంత ప్రజాదరణ ఉంది. 2004 నుంచి జరిగిన అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్, వైఎస్సార్ సీపీకి తిరుగులేని విజయం దక్కుతోంది. 2009 ఎన్నికల నుంచి దూరం పెట్టిన టీడీపీ దాదాపు పుష్కరకాలం తరువాత మళ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు ఆ ఫ్యాక్షన్ నేతకు అప్పగించింది. నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీని పునరుజ్జీవింపజేయాలని బాధ్యతలు అప్పగించి మరీ పంపింది. తన ఆర్థిక స్థితిగతులు సానుకూలంగా లేనందున అన్నీ భరించాలనే షరతును కూడా పార్టీ అంగీకరించిందని టీడీపీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

గతం గుర్తు వచ్చేలా..

ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టగానే నియోజకవర్గంలో తనదైన మార్కు రాజకీయాలకు తెరతీశాడు ఆ ఫ్యాక్షన్ నేత. వర్గాలను రెచ్చగొట్టారు. పాతకక్షలను రేపెట్టారు. ఘర్షణలకు ఉసిగొల్పారు. దాడులకు కారకులయ్యారు. ఇరువర్గాలకు చెందిన వాహనాలు తగలబెట్టి ఉద్రిక్తతలకు దారితీసేలా పన్నాగం పన్నాడు. ఎప్పుడూ అందుబాటులో ఉండేందుకు అంటూ స్వగ్రామంలో విలువైన భవంతిని చందాలతో నిర్మింపజేశారు. దాని విలువ దాదాపు రూ.మూడు కోట్ల వరకు ఉంటుందనేది అంచనా. అదే క్రమంలో హైదరాబాద్ నగరంలో ఖరీదైన రెండు ప్లాట్లు తీసుకున్నారనేది సమాచారం. నమ్మకంగా తనను వెన్నంటి ఉండే వ్యక్తిని రంగంలోకి దింపి తెలంగాణలో ఇరవై ఎకరాలు కొనుగోలు చేశారని, దీని విలువ కోట్లలోనే ఉంటుందని చెబుతున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న తరువాత వ్యాపారరంగంలో రూ.పది కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారని ఆ నాయకుని ముఖ్య అనుయాయులు అంటున్నారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకోక ముందు ద్విచక్రవాహనంపై తిరుగుతున్న నాయకుడు ప్రస్తుతం కోటిన్నర వరకు విలువ చేసే నాలుగు వాహనాలను ఎలా మెయింటెన్ చేస్తున్నారని ఆశ్చర్యపోతున్నారు.

2004 ఎన్నికల తరువాత...

2004 ఎన్నికల్లో పోటీ పడి ఓటమిపాలైన ఆ నేత ఆర్థికంగా చితికిపోయారని ప్రతిపక్షం అభిప్రాయపడేది. అప్పటి నుంచి గుంటూరులో నివాసం ఉంటూ నియోజకవర్గానికి దూరమయ్యారు. అత్యంత అరుదుగా రాకపోకలు ఉండేవి. ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తమ నాయకుని తీరే మారిపోయిందని టీడీపీ వర్గాలు వివరిస్తున్నాయి. పల్నాడు ప్రాంతంలోని మెట్ట నేలల్లో వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి తదితరాల సాగు విస్తీర్ణం ఎక్కువే. విత్తన కంపెనీలు, బయో ఫర్టిలైజర్స్ కంపెనీల వ్యాపారం ఆశాజనకంగా ఉంటుంది. వారి నుంచి భారీ మొత్తంలోనే వసూళ్లు చేశారని చెబుతున్నారు. అధికారులను బెదిరించి పెద్ద మొత్తాల్లో రాబట్టుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. టీడీపీ సానుభూతిపరులైన గుంటూరు, నరసరావుపేట, మాచర్ల తదితర ప్రాంతాలకు చెందిన వైద్యులు విరాళాల రూపంలో భారీ మొత్తంలోనే అందజేశారని సమాచారం. విదేశాలలో ఉంటున్న పార్టీ అభిమానుల నుంచి కూడా ఫండ్స్ చేరాయని వినికిడి.

సాయం సొమ్ము స్వాహా

నియోజకవర్గ ఇన్‌చార్జి సొంత మండలానికి చెందిన ముఖ్యనాయకుడు ఒకరు పాతకక్షల నేపథ్యంలో హత్యకు గురయ్యారు. పార్టీ పరంగా హతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు దాదాపు రూ.పాతిక లక్షలు, ఎన్ఆర్ఐలు కూడా రూ.9 లక్షల వరకు పోగేసి పంపారని, ఆ మొత్తం ఏమైందని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హతుని కుమారుడిని తనతోపాటు తిప్పుకుంటున్నారే తప్ప పార్టీపరంగా, ఎన్ఆర్ఐల నుంచి అందిన సొమ్మును మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదని 'సాక్షి'కి వివరించారు.

అత్యవసర సమయంలో మాయం

నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్‌కు తాను రక్షకుడిగా ఉంటానని అంటున్న ప్రస్తుత ఇన్‌చార్జి అత్యవసర సమయాల్లో తమకు అందుబాటులో లేకుండా పోయారని, ఆయన వర్గీయులుగా ఉన్న వారిని కూడా విస్మరించారని, ఇప్పుడు రక్షకుడిగా ఉంటానంటే ఎలా నమ్మాలని ప్రశ్నిస్తున్నారు. తనపై కేసులు నమోదైనప్పుడు గోవా, కేరళ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు రోజుల తరబడి వెళ్లిపోయిన సందర్భాలను గుర్తుచేస్తున్నారు. గతంలో తనతోపాటు హత్య కేసుల్లోని సహ నిందితులను వెంటపెట్టుకుని తిరుగుతుండమంటే పాత రోజులు పునరావృతం అవుతాయనేందుకు సంకేతమా అని సీనియర్ నేతలు, రాజకీయ పరిశీలకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తన సామాజికవర్గ ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లినప్పుడు రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, తాను ఒకవేళ ఎమ్మెల్యేగా గెలిస్తే వెంటనే పార్టీ ఫిరాయించి జగన్‌కు జై కొడతానంటుండటంపై ఇరుపార్టీల వారు ఛీదరించుకుంటున్నారు.

వసూలు చేయడం... దాచుకోవడం

గెలుపోటముల గురించి పెద్దగా పట్టించుకోకుండా, ఎన్నికలంటే కేవలం చందాలు వసూలుచేసుకొని డబ్బులు దాచుకోవడమే అన్నట్టు భావిస్తున్న అద్దే అభ్యర్థి సొంత పార్టీ నేతలనూ బెదిరిస్తున్నారట. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఇటీవల బీ-ఫారం తీసుకోవడానికి వెళ్లినప్పుడు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిని ఎన్నికల ఖర్చులకు తనకు అర్జంటుగా రూ.20 కోట్లు ఇవ్వమని అడిగాడట. దానికి ఎంపీ అభ్యర్థి ఒక్క రూపాయి కూడా ఇవ్వనని, మీరు డబ్బులు ఏం చేస్తున్నారో నాకు మొత్తం తెలుసునని బదులిచ్చారట. ఎన్నికలకు రెండు రోజుల ముందు తన టీం సభ్యులే నగదు పంపిణీ చేస్తారని తేల్చి చెప్పారట. కథ అడ్డం తిరగడంతో అద్దె అభ్యర్థి చిందులు తొక్కారట. డబ్బులు నాకు ఇవ్వకపోతే నా నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు మాత్రమే ఓటు వేసి ఎంపీకి మాత్రం ఫ్యాన్ గుర్తుకు వేయమని చెబుతానని బెదిరించాడట.

రేపు మాచర్లకు సీఎం వైఎస్ జగన్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పక్కన పీవీఆర్

మాచర్ల:ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం మాచర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు చెప్పారు. వారు శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగన్ మాచర్లకు చేరుకొని పలు ప్రాంతాలలో పర్యటించిన అనంతరం అంబేడ్కర్ సెంటర్‌లో అశేష జనాన్ని ఉద్దేశించి మాట్లాడతారని చెప్పారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గానికి కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణంలో సీఎం జగన్ బస్సు యాత్ర, బహిరంగసభ జరుగుతుందని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి జేజేలు పలకాలన్నారు.

రేపు జాతీయస్థాయి నృత్య పోటీలు

గుడివాడ టౌన్: కళాజ్యోతి నృత్య సమ్మేళనం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ జాతీయ స్థాయి నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని అలంకృత ఫంక్షన్ హాల్లో ఉదయం 7 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఆసక్తి గల కళాకారులు, విద్యార్థులు, నృత్యాభిమానులు, తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

దళితులంటే చంద్రబాబుకు చిన్నచూపు



కావటి మనోహర్ నాయుడుకు సంఘీభావం తెలుపుతున్న రావెల కిషోర్‌బాబు, ఉసురుపాటి బ్రహ్మయ్య తదితరులు

మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు

చిలకలూరిపేట: దళితులంటే టీడీపీ అధినేత చంద్రబాబుకు చిన్నచూపు అని... అందుకే ఎస్సీలలో పుట్టాలని ఎవరు కోరుకుంటారని మాట్లాడిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసునని.. దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తారని మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు అన్నారు. పట్టణంలోని ఎన్ఆర్‌టీ రోడ్డులో ఉన్న బ్యాంకు కాలనీలో శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రావెల మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చంద్రబాబు ముందుకు తీసుకురావటం ఆ తర్వాత విస్మరించటం పరిపాటిగా మారిన విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కాన్షీరామ్ తర్వాత బహుజన వాదాన్ని దేశంలో ముందుకు తీసుకువెళుతున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. టీడీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు గత టీడీపీ ప్రభుత్వ పాలనలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు మంచిపేరు రావడం చూసి ఓర్వలేక మంత్రివర్గం నుంచి తొలగించేవరకు నిద్రపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలకు చెందిన 800 ఎకరాల భూములు ప్రత్తిపాటి పుల్లారావు దోపిడీ చేశారని ఆరోపించారు. ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన సతీమణి అరాచకాలను నిలదీశానని, అలాంటి ప్రత్తిపాటిని చిత్తుగా ఓడించి తిరిగి హైదరాబాద్ పంపాలని పిలుపునిచ్చారు.

దళితుల ఆత్మగౌరవం పెంచిన వైఎస్ జగన్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ జగనన్న పాలనలో దళితుల ఆత్మగౌరవం పెరిగిందని అన్నారు. సమాజంలోని అట్టడుగు సామాజిక వర్గాలకు ఎవరు మేలు చేశారో ఆలోచించి వారికే ఓటు వేయాలని కోరారు.

చంద్రబాబు, మంద కృష్ణ మోసగాళ్లు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన చంద్రబాబునాయుడు, మంద కృష్ణ ఇద్దరూ మోసగాళ్లని అన్నారు. చంద్రబాబు మనువాద బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఆయనకు మంద కృష్ణ మద్దతు తెలపడం దుర్మార్గమని అన్నారు. దళితవర్గాలకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ బందెల శ్రీనివాసరావు, నాయకులు నూతక్కి నాగేశ్వరరావు, బండారు జయకుమార్, సుమతి, దాసరి మర్దు, అరుణ, బండారు వీరయ్య, బూదాల ఆదాం, ఎడవల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనంతా అవినీతే

- చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మొద్దు
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదే
- నరసరావుపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్
- సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామంలో ఎన్నికల ప్రచారం



పెదమక్కెనలో ప్రచారరథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

సత్తెనపల్లి: చంద్రబాబు పాలనంతా అవినీతి అక్రమాలే అని, అధికారం కోసం మోసపూరిత హామీలు గుప్పించడం అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామంలో పర్యటించారు. అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అధికారం కోసం ఎన్ని అబద్ధాలు ఆడటానికైనా చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఎన్ని దొంగ హామీలు ఇచ్చినా నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన వైఎస్సార్ సీపీకి ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతాయన్నారు. టీడీపీకి ఓటు వేస్తే జగనన్న తెచ్చిన పథకాలన్నీ దూరమవుతాయన్నారు. వృద్ధులు సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని, ఈ పాపం ముమ్మాటికి చంద్రబాబుదేనని స్పష్టం చేశారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబుకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ముందుగా గ్రామంలోని రెండు చర్చిల్లో ప్రార్థనలు, శివాలయం, పోలేరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌కు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి నుదుట తిలకం దిద్దారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, ధూళిపాళ్లది ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, స్థానిక నాయకులు వద్దుల రామకృష్ణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి (వాసు), శ్రీను, కాశిమాల ఒబయ్య పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.3500, గరిష్ఠ ధర రూ.6000, మోడల్ ధర రూ.4800 వరకు పలికింది.







ప్రచార పర్వం

పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. చిలకలూరిపేట, సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు శనివారం ప్రచారం నిర్వహించారు. చిలకలూరిపేట రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహరనాయుడు ప్రచారం నిర్వహించారు. సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలంలో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు ప్రచారం నిర్వహించారు. నరసరావుపేట పట్టణంలోని 26వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయనకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు.

రేషన్ బియ్యం పంపిణీపై ఈనాడు కథనం అవాస్తవం

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో రేషన్ మాఫియా పేరుతో శనివారం ఈనాడు దినపత్రిక జిల్లా ఎడిషన్‌లో ప్రచురితమైన కథనంలో ఎటువంటి వాస్తవం లేదని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ఎస్.పద్మశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతినెలా జరిగే రేషన్ పంపిణీపై తమ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ పర్యవేక్షిస్తున్నారన్నారు. 2023 నుంచి ఇప్పటివరకు అక్రమాలకు పాల్పడిన డీలర్లు, ఎండీయు ఆపరేటర్లు, రైస్ మిల్లర్లు, నల్లబజారుకు తరలించే వ్యక్తులపై 105 కేసులు నమోదుచేసి వారి వద్ద నుంచి 3986 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.

హామీలన్నీ అమలు చేసే నేత జగనన్నే

మాచర్ల రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ఇచ్చిన హామీలను 99శాతం అమలుపరచి న జగనన్నకు మనందరం అండగా ఉండి మరోసారి సీఎంగా చేసుకుందామని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. శనివారం మండలంలోని గన్నవరం గ్రామంలో ప్రచార రథంపై ఆయన మాట్లాడారు. 14 ఏళ్ళుగా సీఎంగా ఉండి ఏనాడూ సంపద సృష్టించని చంద్రబాబు నేడు ఓట్లు, సీట్లు కోసం గారడి మాటలు చెబితే ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల శివారెడ్డి, పిన్నెల్లి రామ్మోహన్‌రెడ్డి, తాతిరెడ్డి బ్రహ్మారెడ్డి, మున్నా పాపయ్య, దొండేటి సాంబశివారెడ్డి, గొలమారి మట్టారెడ్డి, రామకృష్ణారెడ్డి, గుంటక శ్రీనివాసరెడ్డి, ఎం అనిల్, అల్లం శ్రీనివాసరెడ్డి, బూడిద అనిల్ కుమార్, ఏడుకొండలు తదితరులున్నారు.

మేలు చేసిన జగనన్నకు అండగా ఉందాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- వైఎస్సార్‌సీపీ రోడ్‌షోకు జేజేలు పలికిన ప్రజలు



మల్లవరంలో ప్రచార రథంపై మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

రెంటచింతల: ఎన్ని కష్టాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మన కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్న సీఎం జగనన్నను ప్రతి ఒక్కరం అండగా ఉందామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మల్లవరం గ్రామంలో ప్రచార రథంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేపట్టిన రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ మల్లవరం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంతో ఓ పెద్దావిడ మృతి చెందగా ఆమె మరణం ఎంతో బాధాకరమని, శవరాజకీయాలు చేసే చంద్రబాబు, పవన్, వారి పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేశారని మండిపడ్డారు. మన గ్రామంలో జగనన్నకు ఓటు వేయని కుటుంబాలు కూడా రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు లబ్ధి పొందారని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో ఎప్పుడైన ఇలా చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయడానికి చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కలిసి విషపు కూటమిగా వస్తున్నారని, వారిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అడ్డుకోకపోతే ప్రతి పేద కుటుంబం నష్టపోతుందన్నారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో సీఎం జగన్‌ను ఏమీ చేయలేక చంద్రబాబు తన విషపుకూటమితో అసత్య ఆరోపణలు చేస్తూ తన ఎల్లో మీడియా ద్వారా ప్రజలను నమ్మించేందుకు విషప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా ఎస్సీ కాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, సర్పంచ్ షేక్ నన్నే సాహెబ్, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, పార్టీ జిల్లా కార్యదర్శి చల్లా మట్టారెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వడితే బుడసైదానాయక్, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వడితే సోనమ్మ, అల్లం ప్రతాప్‌రెడ్డి, వెన్నా లింగారెడ్డి, దావులూరి ఉదయ కుమారి రమేష్, ఎంపీటీసీ కొర్రా పెద్ద సేవానాయక్, పార్టీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి నేతలకు ఓట్లేయమనే దమ్ముందా ?

- వైఎస్సార్‌సీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్‌యాదవ్
- పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుతో కలిసి పర్యటన



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న అనిల్ కుమార్ యాదవ్, పక్కన కావటి మనోహర్

చిలకలూరిపేట: నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు నాయుడుకు తన పాలనను చూసి ఓట్లు వేయండని అడిగే దమ్ముందా అని వైఎస్సార్‌సీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. చిలకలూరిపేట మండలం గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గంగన్నపాలెంలోని గ్రామ దేవతలు పోలేరమ్మతల్లి, గంగమ్మతల్లి గుళ్ళలో పూజలు నిర్వహించారు. కోమటినేనివారిపాలెంలో చర్చి ముందు కొబ్బరికాయలు కొట్టారు. వృద్ధుల్ని, మహిళల్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచార రథంపై ఉండి అభివాదం చేస్తూ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అంటే సంక్షేమానికి, విశ్వసనీయతకు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. టీడీపీ చంద్రబాబు అంటే మోసం, కుట్రలకు కేరాఫ్ అడ్రస్ అంటూ విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకు వచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా జగనన్న ప్రతి గ్రామంలో సచివాలయాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి వద్దకు చేర్చేందుకు వలంటీర్ల వ్యవస్థను తీసుకు వచ్చారన్నారు. దేశంలో 12 రాష్ట్రాల్లో సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు కేవలం ఎన్నికలు వచ్చాయి కాబట్టి రాష్ట్రంలో పర్యటిస్తూ కూటమి నేతలు ప్రజలను మరోమారు మోసం చేసేందుకు మాయమాటలు చెబుతున్నారని తెలిపారు. కూటమి నేతల బూటకపు మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దు అని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుత్తా యామలయ్య, జడ్పీటీసీ సభ్యురాలు కోడె సుధారాణి, ఎంపీపీ దేవినేని శంకరరావు, సర్పంచ్ గోపవరపు రాధిక విజయ భాస్కర్, నాయకులు కొమిరిశెట్టి శ్రీనివాసరావు,గోరంట్ల బాపయ్య, రాంబాబు, శిరుబోయిన గంగయ్య, పెడవల్లి రవికుమార్, రామారావు, కక్కెర శ్రీనివాసరావు, కోమటినేనివారిపాలెం పార్టీ గ్రామ కన్వీనర్ కుల్లి ఏసుబాబు, నాయకులు కుల్లి సుబ్బారావు, యంపరాల కాటంరాజు, సాంబయ్య, గోరంట్ల సుబ్బయ్య పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేయాలి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్



మాజీ మంత్రి అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ పీఆర్కేలను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్థులు

వెల్దుర్తి: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మరోసారి సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌లు అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. రైతాంగం అభివద్ధి కోసం రైతు భరోసా కేంద్రాలను, పౌర సేవలకు గ్రామ సచివాలయాలను ఆయా గ్రామాలలోనే నిర్మించి గ్రామ స్వరూపాలను మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.మాజీ సీఎం చంద్రబాబు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు రంగు రంగుల పత్రాలతో ఇంటింటికీ తిరిగి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వారి మాటలు నమ్మితే ప్రజలకు కుచ్చుటోపి పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల కోటిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శింగాల వెంకటేశ్వర్లు, నర్ర మల్లయ్య, బుగ్గ మల్లయ్య, నర్రా బుగ్గ మల్లారెడ్డి, కుర్రా శ్రీను, మల్లిఖార్జున, పాలవాయి వెంకటయ్య, శింగాల పెద బుగ్గయ్య, మందా సీతారామిరెడ్డి, కర్ఫూరపు కోటిరెడ్డి, రెడ్డెం వెంకటేశ్వరరెడ్డి, సాంబిరెడ్డి, నారపరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీగా చేరిక



చిలకలూరిపేట: మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామంలో శనివారం జరిగిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ ఉపాధ్యక్షుడు వేంపర్ల గోపీతో పాటు 30 కుటుంబాలు పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పి అనిల్‌కుమార్ యాదవ్, కావటి శివనాగ మనోహర్ నాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. యడ్లపాడు మండల కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి దార్ల రాజు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ జెండా నీడకు వచ్చాయి. పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పి అనిల్‌కుమార్ యాదవ్, కావటి శివనాగ మనోహర్ నాయుడు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.

దండివాగుని కృష్ణానదికి అనుసంధానం చేస్తాం

గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: దండివాగు ఎత్తిపోతల పథకాన్ని కృష్ణానదికి అనుసంధానం చేసి పంట భూములను సస్యశ్యామలం చేస్తామని గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీనగర్, రామాపురం, పొందుగల గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే కాసు చేపట్టారు. మూడు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా కాసు మాట్లాడుతూ శ్రీనివాసపురం గ్రామంలోని దండివాగు ఎత్తిపోతల పథకాన్ని రూ 3 కోట్ల వ్యయంతో అధునీకరణ చేస్తామని, కృష్ణానది ద్వారా దండివాగు ఎత్తిపోతల పథకానికి పైపుల ద్వారా నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దండివాగు పథకానికి కృష్ణానది నీటిని పంపింగ్ చేయటం ద్వారా శ్రీనివాసపురం, శ్రీనగర్, రామాపురం, పొందుగల గ్రామాల్లోని పంట భూములకు పుష్కలంగా సాగునీరు అందించటం ద్వారా రెండు పంటలు పండించుకోవచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కూసం నాగిరెడ్డి, షేక్ ఇమామ్‌వలి, ఎంపీటీసీలు ఆకూరి కాశీరెడ్డి, ఆకూరి వెంకటరెడ్డి, ఎంపీపీ కందుల జాను, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణా, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వంగా పద్మావతి, నాయకులు కర్నాటి సైదారెడ్డి, ఆకూరి వీరారెడ్డి, వణుకూరి రామకృష్ణారెడ్డి, పరిమి బాబు, మల్లారెడ్డి, తండా బుడేసా, అజీజ్, జిలానీ, విక్టర్‌పాల్, రఫీ పాల్గొన్నారు.

వడ్డెరుల పక్షపాతి వైఎస్సార్‌సీపీ



వడ్డెరుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో వడ్డెరులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల నియోజక వర్గ వడ్డెర సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలో మున్సిపల్ చైర్మన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్, ఆయా మండలాల్లోని మండల పరిషత్ స్థానాల్లో అవకాశం కల్పించానన్నారు.ఇంత వరకు తెలుగుదేశం పార్టీ వడ్డెరులకు ఒక్క అవకాశం ఇవ్వకుండా ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారన్నారు. ఇందుకు భిన్నంగా సీఎం జగన్ వడ్డెరులకు ప్రాధాన్యత ఇచ్చి పలు పదవులు కేటాయించటంతో పాటు ప్రతి వడ్డెర కుటుంబానికి సంక్షేమ పథకాలు వెళ్ళేలా కృషి చేశారన్నారు. వడ్డెరులు తనకు ఆత్మీయులని, రాబోయే రోజుల్లోనూ వారి అభివృద్ధికి అన్నీ రకాలుగా తన వంతు సహాయ సహకాలందిస్తానన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని కారంపూడి పట్టణానికి పంగులూరి పిచ్చయ్య, బత్తుల బైరాగి, వర్మ ఆధ్వర్యంలో 35 కుటుంబాలు, మండలంలోని చింతపల్లికి చెందిన సూరే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు, ఒప్పిచర్ల గ్రామానికి ఓర్సు సత్యం, బ్రహ్మం ఆధ్వర్యంలో 10 కుటుంబాలు పీఆర్కే సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వెంకటరమణ, కౌన్సిలర్లు పిచ్చయ్య, మాజీ కౌన్సిలర్ వేముల కళ్యాణి, మంజుల మల్లిఖార్జున్, వేముల దుర్గ పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో పోలింగ్ పూర్తయ్యేలా చూడాలి

నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్



మాచర్ల రూరల్: ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు ఈవీఎంలు, హ్యాండ్స్ ఆన్ ఉపయోగించే విధానంలో మెళకువలు పాటించి నిర్ణీత సమయంలో పోలింగ్ పూర్తయ్యేలా పిఓ, ఎపిఓలు పనిచేయాలని జనరల్ అబ్జర్వర్ ఊరే సర్వేశ్వర్ నరేంద్ర, జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ కోరారు. శనివారం వారు విలేకరులతో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోలను పిఓ, ఎపిఓలకు ప్రదర్శన రూపంలో ఈవీఎంలు, హ్యాండ్స్ ఆన్‌లు వినియోగించే విధానం పై వివరించినట్లు తెలిపారు. పోలింగ్ కు సంబంధించిన ఫారాలు పూర్తి చేసే విధానం, సమయపాలన అంశాల పై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్ తేదీ మార్పు: సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 6వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం శాంతిభద్రతల విధులు నిర్వహిస్తున్నందున 6న పోలీసు శాఖ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను 7వ తేదీకి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు మార్చినట్లు చెప్పారు. 5న పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లకు, 6న అత్యవసర సర్వీసులో పనిచేసే 33శాఖల ఉద్యోగులకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.